తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
సోమవారం 22 ఏప్రిల్ 2024
పేజీలు 8



# నిజామాబాద్ అభివృద్ధి లో అరవింద్ విఫలం..

అరవింద్ నిర్లక్ష్యంతో స్మార్ట్ సిటీ హెూదా రాలేదు..

ఓటర్లు నాకు ఒక అవకాశం ఇవ్వండి..

పెట్రోల్ స్టాక్ పాయింట్ పునః రుద్ధరిస్తా..

జగిత్యాల లో మామిడి మార్కెట్ ఏర్పాటు చేసింది నేనే..



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్21:** కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేస్తున్నారా .. నిజామాబాద్ స్మార్ట్ సిటీ గా అర్హత ఉన్న అరవింద్ నిర్లక్ష్యం తో స్మార్ట్ సిటీ హెూదా రాలేదు.. జగిత్యాల లో మామిడి మార్కెట్ ఏర్పాటు చేసింది నేనే.. అరవింద్ తెలుసుకొని మాట్లాడాలి.. నిజామాబాద్ పార్లమెంటు ఓటర్లు నాకు ఒక అవకాశం ఇవ్వండి.. నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ గా గుర్తిస్తాం. పెట్రోల్ స్టాక్ పాయింట్ పునః రుద్ధరిస్తా.. సిటీ బస్సు సౌకర్యం కల్పిస్తా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ పర్యటనను విజయవంతం చేయండి.. వేలాది మంది తరలిరావాలని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటి పర్తి జీవన్ రెడ్డి..పిలుపు.. నిజామాబాద్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశ వేణు ఆద్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిదులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎం పీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎం పీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న సందర్భంగా నిజామాబాద్ లో నిర్వహించే బహిరంగ సమావేశానికి ముఖ్య అతిథి గా విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ బహిరంగ సమావేశానికి వేలాది మంది తరలి వచ్చి,

మిగతా 2లో..



## వాకర్స్ ను కలిసిన ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 21:** నిజామాబాద్ ఐటిఐ గ్రౌండ్లో ఈరోజు ఉదయం పూట మార్నింగ్ వాకర్స్ ను బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ స్థానిక మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా గారితో కలిసి కలిశారు. మార్నింగ్ వాకింగ్ వచ్చిన వారందరినీ, ఆప్యాయంగా పలకరిస్తూ, వారి మంచి చెడు, అడిగి తెలుసుకున్నారు, అనంతరం వారితోటి కాసేపు క్రీడల్లో పాల్గొని అల్పాహారం తీసుకొని వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో తమకు మద్దతు ఇవ్వాలని, వాకర్స్ ను తదితరులను కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీతు కిరణ్ ,మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్,కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, వివిధ ఉద్యోగస్తులు తదితరులు ఉన్నారు.

## నేటితో పాలిటెక్నిక్ డిప్లమా ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చివరి రోజు.

**కోటగిరి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి.** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే టీఎస్ పాలిటెక్ 2024 ప్రవేశ దరఖాస్తు ఈనెల 22న చివరి తేదీ కోటగిరి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వీరార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటగిరి పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ 60 సీట్లు మెకానికల్ 60 సీట్లు ఉన్నాయన్నారు ఈ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రాసిన వారు పదో తరగతి ఉత్తీర్ణులైన వారు ఈనెల 22 సోమవారం దరఖాస్తు గడువు మునిగించడంతో పాలిటెక్ తెలంగాణ గవర్నమెంట్ ఇన్ వెబ్సైట్ దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు కు ఎస్ సి ,ఎస్ టి విద్యార్థులకు 250 రూపాయలు ఇతర విద్యార్థులకు 500 రూపాయలు రిజిస్ట్రేషన్ రుసుము ప్రక్రియ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకుని వారు ఉంటే సోమవారం చివరి తేదీన దరఖాస్తు చేసుకోవచ్చని అని అన్నారు.

## పార్లమెంటు ఎన్నికలలో ప్రమాదకర ఫాసిస్ట్ బిజెపి ఆర్ఎస్ఎస్‌లను ఓడించండి

లౌకిక, ప్రజాస్వామిక పరిరక్షణ కోసం మోడీని ఓడించాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ పిలుపు



**సిరికొండ,ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** బడా కార్పొరేట్ వర్గాలు అదాని, అంబానీలకు అనుకూలంగా భారతదేశాన్ని, ప్రజలను మధ్యయుగాలలోకి తీసుకుపోవ డానికి మూఢనమ్మకాలను, మనువాద, చాందస భావాలను నూరిపోస్తున్నారని, భారత రాజ్యాంగాన్ని మార్చి వేయటానికి కుట్రలు జరుగుతున్నాయని, మతోన్మాద ప్రమాదం నుండి లౌకిక, ప్రజాస్వామిక విలువలను కాపాడుకొనుటకు 18వ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి,ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలను ఓడించాలని లిసిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ పిలుపునిచ్చారు.లి అదివారం సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో మండల కార్యదర్శి ఆర్. రమేష్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పి. రామకృష్ణ ముఖ్యవక్త గా హాజరు అయి ప్రసంగిస్తూ... భారతదేశము వందల, వేల సంవత్సరాల నుండి అన్ని మతాలకు నిలయమైనదని, అంటరాని వారు ముస్లింలలో,క్రిస్టియన్లలో చేరారని, నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార శక్తులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, చరిత్రకారులు,

మిగతా 2లో..

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**సిరికొండ, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలంలోని దూపియా తాండా గ్రామపంచాయతీ పరిధిలో మాలావత్ నవీన్ 36 అనే యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు స్థానిక ఎస్సై జి రమేష్ తెలిపారు ఎస్సై అందించిన వివరాల ప్రకారం మృతుడు నవీన్ భార్య స్వప్న ఫిర్యాది ఏమనగా తన యొక్క భర్త రోజు మాదిరిగా ట్రాక్టర్ ను తీసుకొని పనికి వెళ్ళాడని మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం మాలావత్ ప్రభు అనే వ్యక్తి యొక్క ప్లాట్ లో మొరం పోస్తుండగా ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడటంతో ట్రాలీని సరి చేస్తున్న క్రమంలో పొడవాటి ఇనుప సలాక ట్రాలీకి తగలబెడుతున్న సమయంలో ప్లాట్లో నుండి వెళ్లిన విద్యుత్ వైర్లు చూసుకోలేదని దానితో ఇనుప సలాక విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ శాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారని తాను వెళ్లి చూసేసరికి చనిపోయి ఉన్నాడని ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు ఇట్టి విషయమై మృతుడి మృతి పైన తనకు ఎలాంటి సందేహాలు అనుమానాలు లేవని రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన లో జీవన్ రెడ్డి పూజలు..







**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 21:** నిజామాబాద్ పట్టణం లోని దుబ్బ లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు జీవన్ రెడ్డి నీ శాలువాతో సన్మానించి, ఆశీర్వచనాలు అందజేశారు.

## శారీరక వ్యాయామంతో తగ్గనున్న హృద్రోగ ముప్పు

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 21:** వ్యాయామం పలురకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి. వ్యాయామం ఒత్తిడితో ముడిపడి ఉన్న మెదడు కార్యకలాపాలను తగ్గించడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ఒత్తిడితో ప్రేరేపితమై మెదడులో చెలరేగే కార్యకలాపాలను శారీరక వ్యాయామం తగ్గించడం ద్వారా హృద్రోగ ముప్పును నివారిస్తుందని తాజా పరిశోధన తెలిపింది. అమెరికన్ కాలేజ్ ఆప్ కార్డియాలజీ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ఈ వివరాలు వెల్లడించింది. ఒత్తిడి, కుంగుబాటుతో బాధపడేవారికి వ్యాయామం దివ్యౌషధంగా పనిచేస్తుందని అధ్యయన బృందం నిగ్గుతేల్చింది. కుంగుబాటుతో సతమతమయ్యేవారిలో శారీరక వ్యాయామం హృద్రోగ ముప్పును తగ్గించడంలో రెండింతలు ప్రభావవంతంగా పనిచేస్తుందని అధ్యయన రచయిత, మసాచుసెట్స్ జనరల్ హస్పిటర్, హార్వర్డ్ మెడికల్ స్కూల్ కార్డియాలజిస్ట్ అహ్మద్ తవకోల్ వివరించారు. శారీరక ఆరోగ్యంపై సర్వేలో పాల్గొన్న 50,000 మందికి పైగా మెడికల్ రికార్డులను పరిశోధకులు క్షుణ్ణంగా విశ్లేషించిన మీదట ఈ వివరాలు తెలిపారు. సర్వేలో పాల్గొన్న 50,000 మందిలో ఒత్తిడి ప్రేరేపిత మెదడు కార్యకలాపాలను పసిగట్టేందుకు పరిశోధకులు 700 మందికి బ్రైన్ ఇమేజింగ్ టెస్ట్‌లు నిర్వహించారు.

# నిజామాబాద్ అభివృద్ధి లో అరవింద్ విఫలం..

(మొదటిపేజీ తరువాయి..)

విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ అవసరాలకు 200 వరకు ఉచిత విద్యుత్, రు.500లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వైద్య సదుపాయం,ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వం దేశం లో ఎక్కడా లేదు. రాబోయే ఖరీఫ్ లో ఏటా ఎకరానికి 15000 రైతు భరోసా అందిస్తాం. వరి ధాన్యం క్వింటాల్ కు మద్దతు ధరకు అదనంగా 500 అందిస్తాం ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా ప్రజల సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్నాం. అరవింద్ గత ఐదేళ్ల లో ఎం చేశారో చెప్పిన తర్వాత ఇప్పుడు ఏం చేస్తారో చెప్పాలని సవాలు విసిరారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల్లో బాండ్ రాసిచ్చి ఐదేళ్లు గడిచిన బోర్డు ఏర్పాటు కు దిక్కు లేదు. పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేస్తారో చెప్పకుండ దాట వేశారు. కేంద్ర ప్రభుత్వం ఖాయిల పడిన పరిశ్రమలు తెరిచే అవకాశం ఉన్నప్పటికి అరవింద్ చక్కర కర్మాగారం ఎందుకు పునః ప్రారంభించలేదు. నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ గా ఏర్పాటు చేసెందుకు అన్ని అర్హతలు ఉన్న ఎందుకు స్మార్ట్ సిటీ గా ఏర్పాటుకు ఎందుకు కృషి చేయలేదు. శ్రీరామ చంద్ర మూర్తి ప్రతిరూపం వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకునేందుకు వెళ్లే భక్తుల కోసం రైల్వే లైన్ కరీంనగర్ నుండి నిజామాబాద్ వరకు ఎందుకు ఏర్పాటు చేయలేదు. అరవింద్ నిర్లక్ష్యమా.. కాదా.. అని ప్రశ్నించారు. ఆర్మూర్ నుండి ఆదిలాబాద్ రైల్వే లైన్ వేస్తే మరింత సౌకర్యం ఏర్పడుతుంది. బోధన్ నుండి బీదర్ లైన్ వేస్తే వాణిజ్య పరంగా అభివృది జరుగుతుంది.. ముంబై రైల్ కు కనీసం జగిత్యాల లో హాల్టింగ్ లేదు.. ఇది అరవింద్ పని తీరుకు నిదర్శనం. నిజామాబాద్లో సిటీ బస్సు సౌకర్యం కల్పించలేదు. అరవింద్ కు ఉన్న అధికారం, పార్టీ నాయకులతో ఉన్న పరిచయాలు తన విలాస వంతమైన జీవితం కోసం ఉపయోగించుకుంటున్నారు అని ఆరోపించారు. ఆత్యంత పని చేయని ఎంపీ గా అరవింద్ కవితను ఆదర్శంగా తీసుకుంటున్నారు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. బీడీ కార్మికుల కు పెన్షన్ ఇస్తున్నారా.. గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నారా.. రైతులకు రుణ మాఫీ చేస్తున్నారా.. అని అరవింద్ ను నిలదీశారు. కాంగ్రెస్ తో బిజెపి కి పోలిక ఏమిటి అని అన్నారు. పదేళ్ల పాలనలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది.. చక్కర కర్మా గారం పునః ప్రారంభించెందుకు సీఎం రేవంత్ రెడ్డీ మంత్రి వర్గ కమిటీ ఏర్పాటు చేశారు. రైతులతో చర్చించినం..ఫ్యాక్టరీ సందర్శించినం.. వచ్చే ఏడాది డిసెంబర్ లో చక్కర కర్మాగారం పునః ప్రారంభిస్తాం.. గతంలో నిజామాబాద్ లో పెట్రోల్ స్టాక్ పాయింట్ ఉండేది.. రామగుండం నుండి రోడ్ ద్వారా తీసుకు రావాల్సి ఉండడం తో భారం పడుతుంది.పెట్రోల్ స్టాక్ పాయింట్ పునః ప్రారంభిస్తే ప్రతి లీటర్ పై రు.2 తగ్గుతుంది. ఆగస్ట్ నాటికి ఆడబిడ్డకు నిజామాబాద్ సిటీ బస్సు సౌకర్యం కల్పిస్తాం.

నిజమాబాద్ ను స్మార్ట్ సిటీ గా గుర్తిస్తాం. నిజామాబాద్ లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కలశాల ఏర్పాటు చేస్తాం.. ప్రభుత్వ ఇంజినీరింగ్ కలశాల, వ్యవసాయ కలశాల ఏర్పాటు చేస్తాం.. జగిత్యాల లో తాను 20 ఏళ్ల క్రితం మహిళా డిగ్రీ కలశాల ఏర్పాటు. చేసిన అని గుర్తు చేశారు. వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసిన. కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ లో మెడికల్ కలశాల, తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది. నిజామాబాద్ లో పాస్ పోర్టు కార్యాలయాన్ని ఎం పీ గా మధు యాష్కి గౌడ్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దేశ భద్రత కోసం ఇందిరా గాంధీ చైనా,పాకిస్థాన్ పై యుద్ధం చేసింది ఖలిస్తాన్ ఉగ్రవాదులను అణచి వేసేందుకు ఇందిరా గాంధీ ప్రాణాలు త్యాగాలు చేసింది. త్యాగాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ సొంతం. జగిత్యాల లో 2008 లో మామిడి మార్కెట్ ఏర్పాటు చేశానని, తెల్సుకుని మాట్లాడాలని, అరవింద్ సోయి ఉండే మాట్లాడుతున్నావా అని ప్రశ్నించారు. నిజామాబాద్ పార్లమెంటు ప్రజలు ఎం పీ గా తనకు అవకాశం ఇవ్వాలని జీవన్ రెడ్డీ కోరారు.

# పార్లమెంటు ఎన్నికలలో ప్రమాదకర ఫాసిస్ట్ బిజెపి ఆర్ఎస్ఎస్‌లను ఓడించండి

(మొదటిపేజీ తరువాయి..)

లౌకికవాదులకు వ్యతిరేకమైన చర్యలను చేపట్టి విధ్వంస రచనకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. మైనార్టీలకు పౌరసత్వం లేదంటున్నారని, గుజరాత్,అహ్మదాబాద్, మణిపూర్ లలో మైనార్టీలను ఊచకోత కోశారని, వారసత్వాన్ని నిరూపించుకోవాలని, లేనియెడల, కాన్సన్ట్రేషన్ క్యాంపులలో బంధించడానికి, అస్సాంలో జైళ్ల ను కట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమే ఫాసిస్టు సిద్ధాంతమని, మెజారిటీ మైనార్టీలుగా ప్రజలను విభజిస్తూ, కుల వ్యవస్థను పోషిస్తూన్నారనీ, శ్రమజీవుల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్నారని ఆయన విమర్శించారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనలేదని, బ్రిటిష్ వాళ్ళను వ్యతిరేకించలేదని, మూడు రంగుల జెండాను ఎగురవేయలేదని, జర్మనీలో హిట్లర్ నరమేధం కొనసాగించినట్లుగా ఆర్ఎస్ఎస్ నేడు దేశంలో నరమేధాన్ని కొనసాగిస్తుందని, జైశ్రీరామ్ అనేవాళ్లు లంపెన్ శక్తులుగా మారారని, ఫాసిజం వస్తే కనీస ప్రజాసామిక హక్కులు ఉండవని, ప్రతిపక్షాలను కూడా ఉండనివ్వరని, ప్రతిపక్షాలపై సిబిఐ, ఈడి,ఐటి లను ఉపయోగించి అణచి వేస్తుందనీ ఆయన ఆవేద వ్యక్తం చేశారు. అస్సాం ముఖ్యమంత్రి, మధ్యప్రదేశ్ అశోక్ చౌహాన్, సి



ఎం రమేష్ లపై అవినీతి ఆరోపణలు వస్తే బిజెపిలో చేర్చుకున్నారని, వారు వెంటనే సుద్దులు అయిపోయారని, విలువల గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందనిఆయన విమర్శించారు. ప్రశ్నించిన రచయితలను జర్నలిస్టులను భీమా, కోరేగాం కేసులో ఇరికించి జైళ్లల్లో పెట్టినారనీ, సుధా భరద్వాజ్,సోమాసేన్, అరుణ్ ఫెరిరాలను నిర్భంధిస్తున్నారని ఆయన అన్నారు. కేసులు అమాయక ప్రజలపై మోపుతున్నారని ఆయన అన్నారు.

బిజెపి ఫాసిస్టు పార్టీ 100 సంవత్సరాల నుండి స్కూలు శాఖలో నిర్వహిస్తుందనీ, రామరాజ్యం తెస్తానని హింసా కాండను తెస్తుందని ఆయన అన్నారు. ఇండియాలో ఆధునిక ఫాసిజం అమలవుతుందని, దేశంలో నరమేదాన్ని అమలు చేస్తున్నారని జస్టిస్ లోయను అమిత్ షా నాయకత్వంలో హత్య చేశారని, కనీస పార్లమెంటరీ బూర్జువా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఫాసిజాన్ని ఓడించేది కార్మిక వర్గ ఐక్య పోరాటాలు అనీ, దేశంలో కార్మికులు కర్షకులు పేదలు మతోన్మాద పాసిస్ట్,కార్పొరేటు కంపెనీల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలను ఓడించడానికి ఇండియా కూటమికి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, ఎం. లింబాద్రి, బి. కిషోర్, మండల నాయకులు ఎం.నారగౌడ్, ఈ.రమేష్, ఎండీ. అనీష్, జి. బాల్ రెడ్డి, జి. ఎర్రన్న ఎస్. కిషోర్, బి. సర్పంచ్ సాయిలు, కె. రామన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలి




**సిరికొండ, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
గణితమే జీవితంగా భావించిన అపర మేధావి, విద్యార్థి దశ నుండి గణితం పట్ల ఆసక్తితో, క్లిష్టమైన గణిత సమస్యలకు సైతం అవలీలగా సమాధానం చెప్పగల ప్రతిభను, పెంపొందించుకున్న మానవ గణన యంత్రం శకుంతల దేవి స్ఫూర్తితో విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలని సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. ప్రపంచ ప్రసిద్ధ గణిత,ఖగోళ ,జ్యోతిష్య శాస్త్రవేత్త, 'హ్యూమన్ కంప్యూటర్' శకుంతల దేవి 11వ వర్ధంతి సందర్భంగా సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శకుంతల దేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం నర్సయ్య మాట్లాడుతూ.... రోజువారీ జీవితంలో గణితమే ఘనమైన పాత్ర పోషిస్తుందని, చుట్టూ ఉన్నదంతా అంకెలు, సంఖ్యలు, గణితమే అని ఐదో ఏటనే సంక్లిష్ట మానసిక, అంక గణితంలో నిపుణురాలిగా గుర్తింపు పొంది, పిన్న వయసులో ఆమె క్యూబ్ మూలలను లెక్కించడం, గణిత సమస్యలు పరిష్కరించి, గణిత విజ్ఞానాన్ని ప్రపంచానికి పరిచయం చేసుకున్న ప్రజ్ఞశీలి, శతాబ్దంలో ఏ తేదీని అయినా ఏ రోజో చెప్పగలిగిన అసాధారణ మేధావి, 'మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మానవ కంప్యూటర్ శకుంతల దేవి ప్రపంచ ప్రసిద్ధ గణిత మేధావిగా కీర్తి పొందిందన్నారు.నేటి విద్యార్థులు గణితం పట్ల గల భయాన్ని వీడి, ఆసక్తితో ప్రయత్నిస్తే జీవితంలో మంచిస్థాయిలో స్థిరపడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండగట్టు బయలుదేరిన హనుమాన్ మాలధారణ స్వాములు



**సిరికొండ, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామానికి చెందిన హనుమాన్ మాల ధారణ స్వాములు ఆదివారం బాబుప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో కొండగట్టుకు కాలినడకన బయలు దేరివెళ్లారు.సాయంత్రం వరకు స్వామి సన్నిధి చేరుకొని ఉదయం దర్శనం చేసుకుంటామని తెలిపారు. కాలినడకన బయలుదేరిన వారిలో రొండ్ల సాయిరెడ్డి స్వామి,గోగు భూమారెడ్డి స్వామి,మెదరి గంగబాపు స్వామి,నితీష్ రెడ్డి స్వామి,శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పరీక్షలు విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి

***విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలి***

***CPI నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్***




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:**
విద్యార్థులు చదువులతో పాటు సమాజాన్ని చదవాలని అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని CPI నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటర్ 800 మంది విద్యార్థులు కు నిర్వహించిన మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్ష పత్రాన్ని CPI నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్ పరీక్షలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మోడల్ ఎంసెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ప్రభుత్వ నిర్వహించే పరీక్ష పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలా అనేది కూడా చాలా ఉపయోగమని వీటన్నిటికైనా ఒక అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మోడల్ ఎంసెట్ ఎంతో ఉపయోగం అని అందుకు ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా నాయకత్వం అభినందించారు కౌన్సిల్ నీ అభినందిచారు ఈ కార్యక్రమంలో నారాయణ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి అంజలి, రఘురాం AIYF నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రంజిత్,AISF ఆర్మూర్ మండల అధ్యక్షుడు SK చోటు నాయకులు నవీన్, శివాజీ, నిత్యశ్రీ, నరేష్, కోటేశ్వర ,సునీల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు దర్మన్ని కాపడలి ..శివా లింగ శివాచార్య మహారాజ్



**బోధన్ .ఎప్రెల్ 21(ప్రజా జ్యోతి )**
వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణ శివాలయంలో 19వ అఖండ శివనామ సప్తాహ రెండవ రోజు ఉదయం నుండి స్వామివారికి అభిషేక అర్చనలు, మండపంలో శివ పాఠ్, భజన చేసి వీరశైవ పవిత్ర గ్రంథం అయిన పరమరహాస్య పారాయణ పఠనమును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ 108 షటస్థల బ్రహ్మ రాజశేఖర్ గురు లింగ శివాచార్య స్వామీజీ, అహ్మద్ పూర్ పీఠాధిపతులులి విచ్చేసి ప్రవచించడం జరిగింది. మనిషి మనుగడకు ఆధ్యాత్మికం, వైజ్ఞానికం అవసరమని ఈ రెండింటి సమ్మిళితం వల్ల జ్ఞానం అనేది విరజిల్లుతుందని, భారతదేశంలో వివిధ మతాలు కులాలు ఉన్నప్పటికీ ఆధ్యాత్మికత ఉందని వాటన్నిటికీ పరమేశ్వరుడు ఒక్కడే మూలమ ణి, ఆ శివుని అంశాలే ఈ వివిధ రకాల ఆధ్యాత్మిక తలని అన్నారు. ప్రపంచంలోనీ వారందరూ మన భారత సంస్కృతిని ఆదరిస్తున్నారని అన్నారు. సుంకిని కర్ డాక్టర్ శివ దాస్ దంపతులచే స్వామివారికి పాదపూజ, మంగళ హారతినిచ్చి, అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగింది. అలాగే పురాణే మఠ నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్ ప్రవచిస్తూ సనాతన హిందూ సంస్కృతిలో వీరశైవులది ప్రత్యేకమని గర్భస్థ శిశువు నుండే లింగ దారులని, లింగానికి శివునికి అభిషేకాలు చేసి జ్యోతిర్లింగాలను చుట్టి వచ్చిన గ్రామంలో ఉన్న జంగమునికి పూజ చేయకుంటే ముక్తి లభించదని బసవేశ్వరుడు తెలిపాడని, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన వీరశైవ విరాజిల్లుతుందని, అణువణువు శివుడు ఉంటాడని శివనామస్మరణ తోనే మోక్షం లభిస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వీరశైవ సమాజ్ ప్రతినిధులు శంకరప్ప, రాజేశ్వర్ పటేల్, అజయ్ కుమార్, విట్టలప్ప, యాదవ్ రావు, ప్రభు అప్ప, శివ, చెన్నప్ప, నితిన్, దిలీప్ కుమార్, రాజు, శివకుమార్ తదితర ప్రముఖులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ సమవేశం.




**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్21:**
జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ సమావేశం ఆదివారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని టెక్ మసీదు కు అనుకోని ఉన్న జమాతే ఇస్లామి హింద్ కార్యాలయంలో మీడియా మిత్రులతో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి జిల్లా రెండవ కన్వీనర్ షేక్ హుస్సేన్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ నెలలో చాలా ప్రాముఖ్యత ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రంజాన్ నెలలో దివ్య ఖురాన్ సర్వ మానవాళి కొరకు అవతరించిందని, ఇది మానవులకు ఋజు మార్గం, సత్యమార్గం చూపుటకు వచ్చిన చివరి గ్రంథం ఇందులో సర్వ మానవాళి కొరకు సంబంధించిన బోధనలు ఉన్నాయని తెలిపారు.ఇది ముస్లింల గ్రంథం ఎంతమటుకు కాదు.ఎవరైతే మంచి పనులు చేస్తూ.. సమాజానికి మంచి చేస్తారో ఏకోశ్వరునిపై విశ్వాసం ఉంచుతరో స్వర్గ వాసులు.. ఎవరైతా చెడ్డ పనులు చేస్తారో.. వారు నరక వాసులు అని చెప్పడం జరిగిందని వివరించారు. ఈ జమాత్ ఇస్లాం హింద్ భారతదేశంలో గత 80 సంవత్సరాలుగా పని చేస్తూ సమాజంలో శాంతి, సోదర భావాన్ని ప్రయత్నం చేస్తున్న ధార్మిక సామాజిక సంస్థ అని తెలిపారు. ఈ సమావేశంలో జమాతే ఇస్లాం పట్టణ అధ్యక్షుడు అస్లాం,మామ్మద్ జహీర్, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆర్మూర్ కన్వీనర్ మూగ ప్రభాకర్, ఆర్మూర్ సిపిఐ డివిజన్ ప్రధాన కార్యదర్శి పల్లెపు వెంకటేష్, కుతాడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి నాయకులు ఇంటింటా ప్రచారం



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 21**
మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామంలో బీజేపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 197 బూత్ లో మాక్లూర్ మండలం పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జి పుప్పాల శివరాజ్ ఇంటింటికి బీజేపీ ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు.దేశంలో నరేంద్ర మోడీ ని బలపరచి నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించల్సిందిగ ఓటర్లను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సురేష్ నాయక్,గంగోని సంతోష్, నర్సగౌడ్,సీనియర్ నాయకులు గంగారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి చింత ప్రవీణ్ రెడ్డి, మాదాపూర్ మాజీ సర్పంచ్ భోజన్న,తదితరులు,పాల్గొన్నారు.

***రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాకి వస్తున్నందున స్థానిక రూరల్ ఎమ్మెల్యే ఆర్ భూపతి రెడ్డి గారికి యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేసిన - ఎన్ ఎస్ యు ఐ***



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:**
తెలంగాణ యూనివర్సిటీ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఎన్ ఎస్ యు ఐ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కొమిర శ్రీశైలం మరియు ఉపాధ్యక్షులు బానోత్ సాగర్ నాయక్, అల్లూర్ రాజేందర్ లు మాట్లాడుతూ ద కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్నటువంటి గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి యూనివర్సిటీలో ఉన్న సమస్యలు

1. తెలంగాణ యూనివర్సిటీలో సంపూర్ణ అభివృద్ధి కొరకై ముఖ్యంగా బాలికల వసతిగృహం ఆధారంగా మరొకటి ఏర్పాటు చేయగలరు.
2. యూనివర్సిటీలో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పూర్తిస్థాయిలో మంజూరు కొరకై
3. యూనివర్సిటీ పరిధిలో ఉన్న బీఎడ్ కళాశాలను డిచ్పల్లి లోని మెయిన్ క్యాంపస్ కి మార్చాలి.
4. యూనివర్సిటీలో ఆడిటోరియం లేదు కావున ఒక కొత్త ఆడిటోరియాన్ని నిర్మించగలరని కోరుతున్నాం.
5. అదేవిధంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా యొక్క పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల యొక్క ప్రధాన కోరిక తెలంగాణ యూనివర్సిటీ పరిధి లో 100 ఎకరాల భూమి కేటాయించి అన్ని కోర్సులతో కూడిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాము.
6. అదేవిధంగా యూనివర్సిటీలో ఫార్మసి కళాశాల ఏర్పాటు చేయాలని మరియు హెల్త్ సెంటర్ ఉంది గానే పూర్తిస్థాయిలో డాక్టర్ మరియు సిబ్బంది లేనందున కేవలం యూనివర్సిటీకి సపరేట్గా ఎంబిబిఎస్ చేసిన డాక్టర్ని వారితో పాటు హాస్పిటల్లో సరిపడా సిబ్బందిని నియమకం చేయాల్సిందిగా కోరుతున్నాం అని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ నాయకులు నవీన్, మహేష్, కుశక్ కుమార్, సాయి పవన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.